## ఇమ్మోరల్ ట్రాఫిక్ ప్రివెన్షన్ యాక్ట్, 1986

- పద్దెనిమిదేళ్ళు పూర్తి అయిన వ్యక్తిని బాలలు అని ఈ యాక్ట్ నిర్వచిస్తుంది.
- బాలలను కొనుగోలు చేసినా, వ్యభిచారం కోసం బాలలని ప్రేరేపించినా, ఆ వ్యక్తికి ఏడు (7) సంవత్సరాల నుండి జీవిత ఖైదు వరకు శిక్ష వేయొచ్చు.
- ఎవరైనా వ్యక్తి మానవ అక్రమ రవాణాకు ప్రయత్నిస్తున్నా, లేదా వేశ్యాగృహంలో కనిపించినా, లేదా వేశ్యాగృహంను సందర్శించినా ఈ చట్టం క్రింద శిక్షింపబడతాడు.
- ఎవరైనా ఒక వ్యక్తి బాలలతో లైంగిక సంభోగములో పాల్గొనే ఉద్దేశముతో కలిసి ఉన్నట్లు కనిపించినా లేదా వేశ్యాగృహంలో కనిపించినా ఏడు (7) సంవత్సరాల నుండి జీవిత ఖైదు లేదా పది (10) సంవత్సరాల కారాగార శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుంది.
- బాలలతో బహిరంగంగా వ్యభిచారం చేస్తున్న ఎవరైనా వ్యక్తికి ఏడు సంవత్సరాల నుండి జీవిత కాల జైలు శిక్ష విధించబడుతుంది. లేదా పది సంవత్సరాల వరకు జైలు శిక్ష పొడిగించవచ్చు మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుంది.
- బాలలతో వ్యభిచారం ఒక హోటల్ యజమాని లేదా గృహ యజమానికి తెలిసి కూడా జరుగుతున్నట్లైతే హోటల్ లైసెన్స్ రద్దు చేయబడడంతో పాటు జైలు శిక్ష లేదా జరిమానా విధించబడుతుంది.
- ఎవరైనా బాలుడు/బాలిక వ్యభిచార గృహములో కనిపించినా, లేదా లైంగిక దోపిడీకి గురిఅవుతున్నట్లయితే, మేజిస్ట్రేట్ వారి భద్రత కోసం హోమ్‌లో చేర్పించవచ్చు.

## భాగస్వాముల నుండి ఏమి ఆశిస్తున్నాము?

- మానవ రవాణాకు గురికాగల వ్యక్తులను గుర్తించుటలో మరియు లైంగిక దుర్వినియోగానికి గురిఅవుతున్న వ్యక్తులను కాపాడే పద్ధతులపై అవగాహనను పెంచడం.
- సమర్థవంతమైన ఇంటర్వెంషన్స్‌లో పాలుపంచుకోవడం, ఉత్తమ పద్ధతులను పంచుకోవడం మరియు సమాచారాన్ని పంచుకోవడము.
- వాటాదారుల మధ్య సమన్వయ కలిగి ఉండుట, మరియు బాధితుల పునరావాసం కోసం ప్రయత్నాలు చేపట్టడం
- చట్టంలో ఉన్న లోపాలను గుర్తించడానికి కేసులను నమోదు చేసే ప్రక్రియను మెరుగుపరచడానికి, మరియు చట్టాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నించడం.

## మానవ అక్రమ రవాణా జరుగుతున్నట్లైతే మీరు ఈ విధంగా గమనించవచ్చు ...

- వ్యభిచారం / బలవంతంగా పనిచేయించడం లేదా అవయవాల మార్పిడి వ్యాపారం జరుగుతున్నట్లు సంకేతాలు
- మహిళలు లేదా పిల్లలు భయపడుతున్నట్లు చిందరవందరగా ఉన్న దుస్తులు మరియు ముఖంతో లేదా అరుస్తూ లేదా కేకలు వేస్తూ ఉన్నట్లయితే
- వేరు వేరు కార్లు మరియు మనుషులు(పురుషులు) అదేపనిగా ఒక ఇంటికి వస్తూ పోతూ ఉన్నట్లయితే.
- ఎవరో ఒకరు ఇతరులపై అధికారం చెలాయిస్తూ, భయపెడ్తూ, కొన్నిసారు హింసిస్తూ ఉన్నట్లు కనిపిస్తే
- వ్యాపార కార్యాలయానికి లేదా ఇంటికి ఎక్కువగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లైతే

## మానవ అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుసుకోవడానికి ఈ సూచనలను మీరు గమనించాలి.

1. తాము ఎక్కడున్నామో వారికి తెలియదు. మరియు వారి వస్తువులు లేదా గుర్తింపు కార్డ్ / పాస్పోర్ట్ వారి దగ్గర ఉండవు.
2. తన గురించి చెప్పుకోవడానికి అనుమతి ఉండదు. ఏదైనా మాట్లాడుతున్నా వారిని ఎవరో ఒకరు గమనిస్తూ ఉంటారు.
3. మానవ అక్రమ రవాణాకు వాడే ట్రక్కులు ఇతర ట్రక్కులతో కలిసి ఉండకుండా ఒంటరిగా పార్క్ చేయబడి ఉంటుంది. ఏదైనా వ్యాన్ కొందరి వ్యక్తులను ట్రక్ దగ్గర డ్రాప్ చేసిన తర్వాత 15-20 నిమిషాల తర్వాత వారిని పికప్ చేసుకుంటారు.
4. మరేదైనా అనుమానించే పనులు జరుగుతూ ఉంటాయి.

## బాధితులను అడగవలసిన ప్రశ్నలు:

1. మీరు ఎక్కడ ఉన్నారనే విషయం మీ తల్లిదండ్రులు / తోబుట్టువులు / బంధువులకు తెలుసా? తెలియక పోతే ఎందుకు తెలియదు?
2. చివరిసారి మీరు ఎప్పుడు మీ కుటుంబ సభ్యులను కలిసారు?
3. మీపై భౌతిక లేదా లైంగిక వేధింపులు జరిగాయా? ఎవరైనా మిమ్మల్ని లేదా మీ కుటుంబాన్ని బెదిరిస్తున్నారా?
4. ఏ విధంగా మిమ్మల్ని బెదిరించబడుతున్నారు?
5. మీరు ఖర్చుల కోరకు మీ స్వంత డబ్బును వాడుతున్నారా? లేకపోతే, మీ ఖర్చులు ఎవరు చూస్తున్నారు?

## సంప్రదించండి :

**పోలీస్ సహాయానికి 100 డయల్ చేయండి**

**చైల్డ్ హెల్ప్ లైన్ : 1098**

**తరుణోపాయం (ఎస్.ఎం.ఎస్. హెల్ప్ లైను) : 9000 24 3000**

## SHE టీమ్స్ :

| | | |
|---|---|---|
| కుషాయిగూడ | : | 9490617348 |
| మల్కాజిగిరి | : | 8333993518 |
| వనస్థలిపురం | : | 9490617366 |
| యల్.బి. నగర్ | : | 9490617371 |
| ఇబ్రహింపట్నం | : | 7901099260 |
| చౌటుప్పల్ | : | 7901099259 |
| భోనగిరి | : | 7901099258 |
| కుషాయిగూడా | : | 9490617348 |

**తరుణోపాయం :** బాలలు స్త్రీలు మీకున్న సమస్యలను
క్రింది నంబరుకి ఎస్.యం.ఎస్. చేయ్యండి పరిష్కారాలు పొందండి
**SMS Helpline: 9000243000**

ఇ.నెం. 17-1-382/ఎన్/27/బి, నాగార్జున కాలనీ, వైశాలీనగర్ పోస్ట్, చంపాపేట్ దగ్గర, హైదరాబాద్-500 079, తెలంగాణ.
ఫోన్: 040-24072038 | Email : mamatha@tharuni.org | Website : www.tharuni.org

Tharuni

Supported by
British Deputy
High Commission
Hyderabad

# మానవ అక్రమ రవాణాను అరికడదాం!



## ఇది మన బాధ్యత

## పరిచయం:

తరుణి 2000 నుండి కిషోర బాలికల మరియు యువతుల సంక్షేమం కొరకు పని చేస్తున్న ఒక స్వచ్ఛంద సంస్థ, మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు మరియు అవకాశాలను సృష్టించడం ఈ సంస్థ యొక్క లక్ష్యం. ఈ సంస్థ ప్రారంభం నుండి బాల్య వివాహాలకు, బాల కార్మిక వ్యవస్థకు మరియు అక్రమ రవాణా వంటి సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడుతోంది.

బాలికా సంఘాల ఏర్పాటుతో తరుణి 13,000 మంది కిషోర బాలికలకు సాధికారమివ్వగలిగారు తద్వారా వందల సంఖ్యలో బాల్య వివాహాలను నివారించాము. మరియు విధాన స్థాయి మార్పుల రూపకల్పనలో తరుణి కీలక పాత్ర పోషించింది.

వరంగల్ జిల్లాలో ఉన్న జిన్నింగ్ మిల్స్ మరియు ఇటుక బట్టీలలో పని చేస్తున్న బాల కార్మికులకు శ్రమ దోపిడీ నుండి కాపాడింది. కౌమారదశలో ఉన్న బాలబాలికలకు జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇస్తూ, చట్టవిరుద్ధంగా బాలల అక్రమ రవాణాను తగ్గించడములో ప్రధాన పాత్ర పోషిస్తోంది.

బ్రిటీష్ డిప్యూటీ హై కమిషన్, హైదరాబాద్ వారి సహకారంతో యాదగిరి మరియు భువనగిరి పట్టణాలలో మానవ అక్రమ రవాణా యొక్క ప్రమాదాలనుండి బాలలను, యువతీ యువకులను రక్షించేందుకు వివిధ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ తద్వారా సమర్థవంతమైన కార్యక్రమాలను తరుణి నిర్వహిస్తోంది.

## ట్రాఫికింగ్ అంటే ఏమిటి?

18 సంవత్సరాల లోపు బాలలు/బాలికలు ఎవరినైనా వారి అనుమతితో గానీ అనుమతి లేకుండా గానీ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మోసం చేసి, మాయ చేసి, ప్రలోభపెట్టి, కిడ్నాప్ చేసి బలవంతంగా లేదా ఇతర పద్ధతులలో అయినా సరే తరలించడాన్ని ట్రాఫికింగ్ అంటారు. అలాగే ట్రాఫికింగ్ కు గురైన బాలలను వ్యభిచార వృత్తిలోకి దించడం, ఇతర పద్ధతులలో లైంగిక వేధింపులు, బలవంతంగా, కార్మికులుగా, సేవకులుగా వినియోగించుకోవడం, నియమించడం జరుగుతుంది.

## గణాంకాలు :

- జాతీయ క్రైమ్ రికార్డ్స్ గణాంకాల ప్రకారం 2016 లో 8000 కేసులకు పైగా కేసులు నమోదు అయినాయి. 182 మంది విదేశీయులతో పాటు 23,000 మంది బాధితులు రెస్క్యూ చేయబడినారు.
- దేశములో ట్రాఫికింగ్‌కు గురౌతున్న బాధితులు, ముఖ్యంగా ఆర్థికంగా, సాంఘీకంగా ఇబ్బందులకు గురౌతున్న మధ్య, చిన్న తరగతికి చెందిన వర్గాలుగా గుర్తించబడింది.
- యాదగిరి గుట్టలో 2018లో సీ.ఐ.డి. వారు నిర్వహించిన దాడుల్లో 40 మంది బాలికలు మరియు మహిళలు రెస్క్యూ చేయబడినారు.

## అక్రమరవాణా ఉద్దేశ్యం ఏమిటి?

అక్రమరవాణా ప్రధాన కారణం దోపిడి, ఈ దోపిడి ఈ క్రింది రూపాల్లో ఉండవచ్చు

- బలవంతపు వ్యభిచారం
- శ్రామిక దోపిడి (గనులు, కట్టుబడి పరిశ్రమలు, పరిశ్రమలు)
- బలవంతపు యాచక వృత్తి
- గృహ సేవల రంగములో పనిచేయుట
- బలవంతంగా వ్యవసాయ కూలీలుగా పనిచేయుటకు

## అక్రమ రవాణాకు కారణాలు:

### ముఖ్యమైన కారణాలు:

పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఇతర వృత్తి పనులు తెలియక పోవుట, లింగ వివక్ష

### ఇతర కారణాలు:

- బాలల మరియు మహిళల హక్కుల అణిచివేత
- బాలల మరియు మహిళల పట్ల తీవ్ర వివక్ష మరియు అసమానతలు
- తక్కువ కులం, గిరిజన మహిళల పట్ల తీవ్ర వివక్ష మరియు వారి శ్రమ దోపిడి
- కుటుంబం నుండి రక్షణ లేకపోవుట
- ప్రకృతి వైపరీత్యాలు ( కరువు, పంట నష్టాలు, భూకంపాలు మొదలగునవి)
- అధిక ఋణాలు
- కట్టు బానిసత్వం
- విహార స్థలాలు
- అవినీతి
- రాజకీయ అనిశ్చితి
- సాంఘీక మరియు ఆర్థిక అసమానతలు
- వలసలు
- వరకట్న దురాచారం

## ట్రాఫికింగ్‌కు దారి తీస్తున్న సందర్భాలు:

- ప్రేమలో పడటం, ప్రేమికుడు మోసం చేయడం
- ఉద్యోగం పేరున మోసం చేసి వృత్తిలోకి దించడం
- పేదరికం వల్ల, గత్యంతరం లేని స్థితిలో మోసపోయి
- తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసం వృత్తిలోకి దిగడం
- జోగిని వ్యవస్థ ద్వారా వృత్తిలోకి దించబడడం జరుగుతుంది
- సినిమా వ్యామోహంలో ఇంటి నుండి పారిపోవుట
- ఇష్టం లేని వానితో పెళ్లి
- బలాత్కారం చేసి వృత్తిలోకి దించడం
- కిడ్నాప్ చేసి వృత్తిలోకి దించడం
- ఆశలు పెట్టి వృత్తిలోకి దించడం

## అక్రమ రవాణాదారులను ఎలా గుర్తించాలి?

1. అక్రమ రవాణాదారులు పెద్ద మోసగాళ్ళు. ప్రజలు తాము చేయలేమని భావించిన పనులను కూడా ఒప్పించి చేయించుకోగల తెలివి వారికి ఉంటుంది. వారు మాల్స్, ఆఫ్టర్ కేర్ సెంటర్లు, బస్సు స్టేషన్లు/ రైల్వే స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉంటారు. సోషల్ మీడియాలను బాధితులను ఎరవేసి పట్టుకుంటారు.
2. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఇతర పెద్దలు వారిని సరిగ్గా అర్థం చేసుకోవడం లేదని మరియు వారిని అభినందించడం లేదని అక్రమ రవాణాదారులు ప్రజలకు చెప్తారు.
3. వారు కోరుకున్నట్లు ఉన్నామని మరియు సురక్షితంగా ఉన్నామని ప్రజలు అనుకునేలా చేస్తారు. తమ ఆశలు లేదా ఆకాంక్షలు తీర్చుకోవాలని మరియు తమ జీవితాలను బాగు పర్చుకోవాలనుకునే యువతీ యువకులపై వారు ఎర వేస్తారు.
4. మీరు స్నేహితులతో ఉన్నట్లయితే, మీ స్నేహితుల నుండి మిమ్మల్ని ఎలా విడగొట్టాలో అక్రమ రవాణాదారులకు బాగా తెలుసు.
5. మానవ అక్రమ రవాణా చేయడానికి మహిళలను మరియు పిల్లలను కూడా ఉపయోగించుకుంటారు. కేవలం అనుమానించదగిన పెద్దలు మాత్రమే మానవ అక్రమ రవాణా చేయరు.
6. అతని / ఆమె రూపం, వారు కట్టుకునే బట్టలు, వారి వయస్సు, సామాజిక, ఆర్థిక స్థాయి, పగటిపూట వారు చేసే ఉద్యోగం ఆధారంగా మానవ అక్రమ రవాణా చేసేవారిని గుర్తించడం కష్టం.
7. మీకు వారు చాలా కావాల్సిన వారు, ఆత్మీయులు అనే ఆలోచన కలిగేలా ప్రజలను మోసంచేస్తారు. మరియు వారు అనేక బహుమతులు కూడా ఇస్తుంటారు.
8. తాము నమ్మే వ్యక్తులకు వ్యతిరేకంగా మారేలా ప్రజలను మోసగింస్తారు.
9. ఎవరైనా అత్యవసర అవసరములో ఉన్నట్లు కనిపిస్తే వారి అవసరాలను గుర్తించి కావసిన వాటిని సమకూరుస్తారు.

## ట్రాఫికింగ్ నకు గురియైన బాలలు/బాలికలు ఎదుర్కుంటున్న సమస్యలు

- ఆకలి
- మత్తు పదార్థాలకు బానిసలు కావడం
- హత్యకు గురికావడం
- వంటిపై సిగరెట్లతో కాల్చడం వాళ్ళ కలిగే గాయాలు
- గదులలో బందించబడుట
- బ్లాక్ మెయిలింగ్
- తాగమని బలవంతం చేయబడం
- సామూహిక బలాత్కారానికి గురికావడం
- దెబ్బలు, హింసకు గురికావసిన పరిస్థితులు ఏర్పడుతాయి. ఫలితంగా వారు శారీరక, మానసిక ఋగ్మతలకు లోనవుతారు.

## మానవ అక్రమ రవాణా నివారణ చట్టాలు

### బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2012

18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులను బాలలు అని, లైంగిక దాడులు, లైంగిక వేధింపుల నుండి మరియు అశ్లీల సాహిత్యం నుండి బాలలందరిని కాపాడాలని నిరోధక చట్టం - 2012 శాసిస్తుంది.

నేరస్తులకు సాధారణ నుండి కఠినమైన కారాగార శిక్ష, 3 సంవత్సరాల నుండి జీవిత ఖైదు వరకు శిక్షలు వేయబడుతాయి.

న్యాయ స్థానం ఆదేశించిన జరిమానా కూడా విధించబడుతుంది.

(మూలం: childlineindia.org)